# కాంగ్రెస్‌కు గూండాయిజం, దాడులు కొత్త కాదు

- బీఆర్ఎస్ అభ్యర్థులపై దాడి హేయం
- ప్రజలంతా సంఘటితంగా కాంగ్రెస్ కుట్రలను తిప్పి కొట్టాలి
- మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే
- వరంగల్ పశ్చిమ నియోజక వర్గం అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ, అక్టోబర్ 31 : కాంగ్రెస్ పార్టీకి గూండాయిజం, దాడులు కొత్తకాదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి నేపథ్యంలో మంగళవారం సాయంత్రం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్‌కు వస్తున్న ప్రజాదరణతో మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారనే అక్కసుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు గూండాలు, రౌడీలను ప్రోత్సహిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థులపై దాడులకు దిగడం హేయమైన చర్య అన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులంతా ముక్త కంఠంతో ఖండిస్తున్నట్లు తెలిపారు. అమలుకాని వాగ్దానాలతో కర్ణాటకలో గద్దెనెక్కి, అక్కడి నుంచి డబ్బుల మూటలు తెలంగాణకు తీసుకొచ్చి కుట్రలు, కుతంత్రాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మరోసారి తెలంగాణ ప్రజలను మోసపూరిత, అమలుకాని వాగ్దానాలతో మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గాంధేయ మార్గంలో సాధించిన తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ ఆలోచనలతో అభివృద్ధి ముందుకు సాగుతుందన్నారు. అందుకే కేసీఆర్‌ను దేశం కావాలంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అక్రమంగా డబ్బును పంపిణీ చేసి, ఎన్నికల్లో గెలువాలని చూస్తోందన్నారు. ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్ కుట్రలపై కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్లకు వినతి పత్రాలు అందజేస్తామని చీఫ్‌విప్ తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ కావడం ఖాయమన్నారు. ఎన్నికల్లో 100 సీట్లు గెలిచి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, అందులో నేను కూడా ఉంటానని వినయ్‌భాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జన్ను జకార్య, పులి రజినీకాంత్, సారంగపాణి, నార్లగిరి రమేశ్, వర్ధమాన్ జనార్దన్, వీరగంటి రవీందర్ పాల్గొన్నారు.

**కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వినతి పత్రం**

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న కాంగ్రెస్, బీజేపీలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు వరంగల్ పశ్చిమ నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన దుండగులు దాడి చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం జిల్లా ఎన్నికల అధికారికి వినతి పత్రం అందజేశారు. అలాగే, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలుచోట్ల కాంగ్రెస్, బీజేపీలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రచారాలు చేస్తున్నాయని, వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ వెంటనే విచారణ జరిపించి, తగు చర్యలు తీసుకుంటామని అన్నారని, లిఖితపూర్వక ఫిర్యాదును ఎన్నికల కమిషన్‌కు పంపిస్తామని తెలిపినట్లు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు.




కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్ తదితరులు

## ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

హనుమకొండ/సుబేదారి, అక్టోబర్ 31: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం హనుమకొండ కలెక్టరేట్‌లో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ సమగ్రతకు పాటుపడాలని కోరారు. అనంతరం దేశ సమైక్యతను కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, డీఆర్వో గణేశ్ పాల్గొన్నారు. అలాగే, వరంగల్ పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో హనుమకొండ అశోకా జంక్షన్ నుంచి కమిషనరేట్ కార్యాలయం వరకు 2కే రన్ కార్యక్రమాన్ని కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ దేశ ప్రజలు కులాలు, మతాలకతీతంగా సోదర భావంతో దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీపీలు మురళీధర్, రవీందర్, అబ్దుల్ బారి, సంజీవ, సురేశ్‌కుమార్, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



సుబేదారి : 2కే రన్ ప్రారంభిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా



పార్టీలో చేరిన వారితో చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

## బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు

హనుమకొండ, అక్టోబర్ 31: బీఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తల చేరికల పర్వం కొనసాగుతోంది. అభివృద్ధి, సంక్షేమ పథకాలు, కేసీఆర్ భరోసాపై పూర్తి నమ్మకంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. మంగళవారం 8, 9 డివిజన్లకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు వంద మంది వరకు పశ్చిమ నియోజక వర్గం అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో వారికి వినయ్ భాస్కర్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఒక్కో కార్యకర్త ఒక్కో స్టార్ క్యాంపెయినర్‌తో సమానమన్నారు. కార్యకర్తల సమష్టి కృషే రేపటి తెలంగాణ భవితకు పునాది అన్నారు. కొత్త, పాత తేడా లేకుండా డివిజన్లలో పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేసి, బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు.

## బ్యాడ్మింటన్ పోటీల్లో విద్యార్థులకు పతకాలు

నయీంనగర్, అక్టోబర్ 31 : హైదరాబాద్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా సబ్ జూనియర్ నేషనల్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పోచమ్మకుంటలోని ఎస్ఎస్ కాన్సెప్ట్ హైస్కూల్ విద్యార్థులు పతకాలు సాధించారు. అండర్-13 బాలుర విభాగంలో డబుల్స్‌లో గోల్డ్‌మెడల్‌లో మొదటి ర్యాంక్, సింగిల్స్‌లో బ్రాంజ్ మెడల్‌ను స్కూల్‌కు చెందిన విద్యార్థి సామల శ్రీ చేతన్‌శౌర్య సాధించగా, కరస్పాండెంట్ గూడెపు రమేశ్ అతడిని అభినందించారు.




సాధించిన పతకంతో చేతన్‌శౌర్య

# బీఆర్ఎస్ వెంటే ప్రజలు

- కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్
- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం



న్యూశాయంపేట : ప్రచారం చేస్తున్న కుడా చైర్మన్



హనుమకొండ చౌరస్తా : 10వ డివిజన్ మచిలీబజార్‌లో..

న్యూశాయంపేట, అక్టోబర్ 30 : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజాదరణ ఉందని, ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే ఉందని కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం పశ్చిమ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపు కోసం గ్రేటర్ 31వ డివిజన్ న్యూశాయంపేటలో కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం సుందర్‌రాజ్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే నాయకుడు దాస్యం వినయ్‌భాస్కర్ అని అన్నారు. తొమ్మిదేండ్లలో వరంగల్ పశ్చిమలో రూ.5వేల కోట్ల అభివృద్ధి పనులు చేశారన్నారు. కార్యక్రమంలో డివిజన్ ఎన్నికల ఇన్‌చార్జి జోరిక రమేశ్, మాజీ కార్పొరేటర్లు మాడిశెట్టి శివశంకర్, వేల్పుల మోహన్‌రావు, డివిజన్ అధ్యక్షుడు ఆలకుంట్ల వెంకన్న, డివిజన్ మాజీ అధ్యక్షుడు వేల్పుల వేణుగోపాల్, యూత్ అధ్యక్షుడు ఆదె ఉమేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జానకీ రాములు, గుండు సదానందం పాల్గొన్నారు.

**10వ డివిజన్‌లో..**

హనుమకొండ చౌరస్తా : వినయ్ భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ కన్వీనర్ పులి రజినీకాంత్ పిలుపునిచ్చారు. 10వ డివిజన్‌లో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. మచిలీబజార్, నబీఖాన గల్లి, బొందివాడతో పాటు పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు ఈశ్వర్, హరికృష్ణ, సుధాకర్, గోపి, రామకృష్ణ, కృష్ణ, బజరుద్దీన్, ప్రమీల, నజియా పాల్గొన్నారు.

**29వ డివిజన్‌లో..**

గిర్మాజీపేట : 29వ డివిజన్‌లో నియోజకవర్గ కోఆర్డినేటర్, ఇన్‌చార్జి నార్లగిరి రమేశ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కడకండ్ల సదాంత్ ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను గడపగడపకూ వివరించారు. కార్యక్రమంలో రుద్ర శ్రీనివాస్, ఇజ్జగిరి భీమరాజ్, గొర్రె కుమార్, మంద చంటి, మైదం కరుణాకర్, బిస్వాక శివకుమార్, వరుణ్, వెంకట ప్రసాద్, ముత్యాల మహేందర్, మట్టెవాడ సారంగం, కోరె రమ్య, గొర్రె అరుణ్, మిద్దపాక ఆనంద్ పాల్గొన్నారు.

**కాజీపేటలో..**

కాజీపేట : కాజీపేటలోని 47, 48, 62 డివిజన్లలో పార్టీ సీనియర్లు గబ్బెట శ్రీనివాస్, మర్యాల కృష్ణ, హరినాథ్, అంబాల రమేశ్, సుంచు రఘురాం, ఫర్హాన్‌తో పాటు బూత్ కమిటీ ఆధ్వర్యంలో బాపూజీనగర్, బూడిదగడ్డ, రహమత్ నగర్, విష్ణుపురి, సోమిడి, గాంధీనగర్ ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. కార్పొరేటర్ సంకు నర్సింగరావు, భవన నిర్మాణ రంగాల కార్మిక రాష్ట్ర నాయకుడు తేలు సారంగపాణి, ఇన్‌చార్జీలు సుంచు కృష్ణ, శిరుమల్ల దశరథం, డివిజన్ల అధ్యక్షులు దువ్వ కనకరాజు, హరినాథ్, పాలడుగుల శివకుమార్, సీనియర్ నాయకులు రామస్వామి, భిక్షపతి, శంకర్, పోతుల సాంబయ్య, శ్రీకాంత్, యాదగిరి, ఉప్పల్‌రావు, నర్సింగ్‌రావు, రాజేందర్, రాజ్‌కుమార్, హకీం, షుకూర్, ఇమ్రాన్, చాణక్య, ఎనుగందుల మాలతి, రేణుక, నాయిని విజయ, పాలడుగుల అనిత, రాంచందర్, కాంపెల్లి లక్ష్మణ్, గబ్బెట సిద్ధు, రోహిత్ పాల్గొన్నారు.



గిర్మాజీపేట: ప్రచారం చేస్తున్న నార్లగిరి రమేశ్



కాజీపేట : బాపూజీనగర్‌లో..



కాజీపేట : రహమత్‌నగర్‌లో..